మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# కలెక్టర్ ఎస్.వెంకట్రావు సేవలు మరువలేనివి...

## నూతన జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు కలెక్టర్‌గా పని చేసిన ఎస్. వెంకట్రావు సేవలు మరువలేనివని నూతన జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గురువారం నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పూర్వపు జిల్లా కలెక్టర్, ప్రస్తుత సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌లకై ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా ఇప్పటివరకు మహబూబ్‌నగర్‌తో ఎలాంటి సంబంధం లేనప్పటికి దశాబ్దానికి ముందు మహబూబ్‌నగర్ ఎలా ఉండేదో తెలుసని, వలసలు ఎక్కువగా ఉండేవని, రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సారథ్యంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో మహబూబ్‌నగర్ జిల్లా ముఖచిత్రం మారిపోయిందని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను అనుకున్న సమయంలో పూర్తిచేస్తే అందరికి మంచిపేరు వస్తుందని ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పథకాలను అమలు చేసి పేదవారికి లాభం చేకూర్చే విధంగా కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఏ రోజుకారోజు ప్రతి ఒక్కరు తాము చేసిన మంచి పనులను నెమరు వేసుకోవాలని రవి నాయక్ అన్నారు. పూర్వపు కలెక్టర్‌కు అందించిన సహకారాన్ని తనకు అందించాలని కోరారు. మహబూబ్‌నగర్‌తో ఏర్పడిన అనుబంధాన్ని తాను ఎన్నటికి మర్చిపోలేనని జిల్లా పూర్వపు కలెక్టర్, ప్రస్తుత సూర్యపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. జిల్లా ప్రజలు మంచి మనసున్న వారని అన్నారు. తాను జిల్లాలో జాయింట్ కలక్టర్‌గా పని చేసిన నాటినుండి ఇప్పటికి జిల్లాలో ఎంతో అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జిల్లా రూపురేఖలను మార్చివేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణలోనే అగ్రగామిగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పనిచేసి వనపర్తి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో పూర్తిస్థాయిలో పరిపాలనకు అవసరమైన అనుభవాన్ని పొందానని, ముఖ్యంగా ఇక్కడ పనిచేసిన కలెక్టర్ ఎస్. వెంకట్రావు సారథ్యంలో అన్ని విషయాలను ఆకలింపు చేసుకునే అవకాశం కలిగిందని అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ గతంలో తాను జిల్లాలో ప్రొబేషనరీ సమయంలో పని చేసిన జిల్లాకు ఇప్పటి మహబూబ్‌నగర్ జిల్లాకు ఎంతో మార్పు వచ్చిందని, శాంతి భద్రతల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రాములు, జెఏసి ఛైర్మన్ రాజీవ్‌రెడ్డి, సెక్రెటరీ చంద్రునాయక్, టిజిఓ అధ్యక్ష, కార్యదర్శులు రాజగోపాల్, బక్క శ్రీనివాసులు, రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు చెన్నకిష్టన్న, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు మధుసూదన్‌గౌడ్, ఎంపిడిఓల సంఘం అధ్యక్షుడు ధనుంజయ్‌గౌడ్, ఎంఈఓల తరపున మంజుల, పిఆర్‌టియు నుండి నారాయణగౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరెందర్, ఉపాధ్యక్షురాలు రాధ, పలువురు జిల్లా అధికారులు, ఆయా సంఘాల బాధ్యులు మాట్లాడారు. అనంతరం పూర్వపు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, తేజస్ నందలాల్ పవర్‌లను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమీకృత జిల్లా కార్యాలయాల అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు ఇండియన్ రెడ్‌క్రాస్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




పూర్వపు కలెక్టర్, అదనపు కలెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రవినాయక్



పూర్వపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది



మాట్లాడుతున్న పూర్వపు కలెక్టర్ వెంకట్రావు

## అక్రమ ఇసుక డంపులు స్వాధీనం...

**ఇటిక్యాల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని గద్వాల రోడ్డు పక్కన గల శ్రీరామ్‌నగర్ కాలనీలో అక్రమ ఇసుక డంపులు ఉన్నాయనే సమాచారం మేరకు గురువారం సాయంత్రం స్పందించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి అక్రమ ఇసుక నిల్వలుగా గుర్తించారు. దాదాపు 90 క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వలను గుర్తించామని అధికారులు ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, ఎస్సై గోకారి తెలిపారు.



పోలీసులు, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక దంపు

ఇరుకు రోడ్లు..కరెంట్, నీళ్లు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం ఇబ్బందులు పడే పరిస్థితి..ఎండాకాలంలోనూ సేదతీరేందుకు కనీసం ఒక్క పార్కు కూడా లేని దుస్థితి నుంచి ఒక్కసారిగా మార్పు చోటుచేసుకున్నది. జడ్చర్ల పట్టణంలో వివిధ కాలనీల్లో 17పార్కులు అందుబాటులోకి రాగా, 14వేల నల్లా కనెక్షన్లతో ఇంటింటికీ తాగునీరందించడమే కాకుండా అంతర్గత, ప్రధాన రహదారులను విస్తరించి నేడు రూపురేఖలే మార్చాడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా వంద పడకల దవాఖాన తుది మెరుగులు దిద్దుకుంటున్నది. తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తాను రక్తదానం చేయడమే కాకుండా, వేలాది మందికి వందలాది మందికి స్ఫూర్తినిచ్చి వేలాది మంది ప్రాణాలు కాపాడుతూ వస్తున్న అజాత శత్రువు లక్ష్మన్నపై ప్రత్యేక కథనం.

# వినయ విధేయ లక్ష్మన్న..!

- కేసీఆర్ మాట జవదాటని రాముడు
- జడ్చర్లపై తనదైన మార్క్ అభివృద్ధి
- తుది మెరుగులు అద్దుకుంటున్న వంద పడకల దవాఖాన
- ఒక్క పార్కులేని పట్టణంలో 17పార్కులు అందుబాటులోకి..
- 18ఏండ్లుగా..నిరంతరంగా కొనసాగుతున్న రక్తదానం
- వేలాది మందికి ప్రాణదానం చేస్తున్న తరుణం..
- నేడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే స్టూడెంట్ లీడర్‌గా ఎదిగి.. వైద్య విద్యలో బ్యాచిలర్ డిగ్రీ సాధించి, ప్రజలకు సేవ చేయాలనే బలంగా నిర్ణయించుకున్నారు. స్థానికంగానే సొంత గ్రామం అయిన ఆవంచ నుంచి సర్పంచ్‌గా గెలిచారు లక్ష్మారెడ్డి. బలమైన తెలంగాణవాదంతో ఆత్మగౌరవ నినాదంతో 2001లో కేసీఆర్ సారథ్యంలో ఏర్పాటైన టీఆర్‌ఎస్‌లో చేరి 2004లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రభంజనం సృష్టించారు. కేంద్రం తీరుకు నిరసనగా, కేసీఆర్ పిలుపును గౌరవిస్తూ ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమానికి మరింత బలం చేకూర్చి మొదటి రాజీనామాగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయారు. 2014లో స్వరాష్ట్రంలో తొలి ఆరోగ్య శాఖ మంత్రిగా ఎన్నో సేవలు చేశారు. 2018లోనూ మరోసారి శాసన సభ్యుడి గా గెలిచి జడ్చర్ల పట్టణాన్ని అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. 20ఏండ్లుగా జడ్చర్ల రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అన్ని,రాజకీయ పార్టీలతో సఖ్యతగా ఉంటూ,ప్రతిపక్షాన్ని సున్నితంగా ఎదుర్కొంటూ జడ్చర్లలో ఒకే ఒక్కడుగా నిలిచారు.



**లక్ష్మారెడ్డి అభివృద్ధి మార్క్..**

జడ్చర్ల పట్టణం అభివృద్ధి బాటలో పయనిస్తున్నది. రోడ్ల విస్తరణకు పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తున్నారు. ఇటీవల మున్సిపాలిటీలో మౌలిక వసతలు కల్పన, రోడ్ల విస్తరణకు రూ.36కోట్లు ప్రతిపాదనలు పంపారు.

**మిషన్ భగీరథ పనులు 80శాతం..**

పూర్తయ్యాయి. అమృత్ పథకం 2.0 పథకం కింద మరో రూ.17కోట్లు మంజూర య్యాయి.5 మిషన్ భగీరథ ట్యాంకులు, 14వేల నల్లా కనెక్షన్లతో ఇంటింటికీ తాగునీరందేలా చర్యలు చేపట్టారు.నూతన తాసిల్దార్ కార్యాలయం.. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంబేద్కర్ కళాభవన్, రూ.3కోట్లతో మున్సిపల్ బిల్డింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. రూ.15కోట్లతో అంత ర్గత డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.ఓల్డ్‌బ జార్, బూరెడ్డిపల్లి టు హైవే రోడ్డు, క్లబ్ రోడ్డు, నిమ్మబావి గడ్డలాంటి ప్రాంతాల్లో రోడ్ల విస్తరణతో అన్ని విధాలుగా అభివృద్ధికి బాటలు పడుతున్నాయి.ఏండ్లుగా నిరాదరణకు గురైన రంగనాయక స్వామి ఆలయం అభివృద్ధి చేస్తున్నారు. నల్లచెరువు, నల్లకుంటను మినీట్యాంక్ బండలుగా మార్చారు.సెజ్‌లో కొత్త కంపెనీలను తీసుకొస్తూ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి.



**పేదల ఆరోగ్యంపై శ్రద్ధ..**

పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సందర్భంలో జడ్చర్ల దవాఖాన స్థాయి పెంచారు. అనంతరం పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ప్రజలకు వైద్యం మరింత చేరువయ్యేలా ఉండాలని 100పడలక దవాఖానకు శ్రీకారం చుట్టారు. రూ.20కోట్లతో పనులు ప్రారంభించగా ఇటీవల మరో రూ.5కోట్లు మంజూరయ్యాయి. హాస్పిటల్ పనులు ఇప్పటికే పూర్తవ్వగాతు మెరుగులు అద్దుకుంటున్నది. అందులోనే ప్రత్యేక ల్యాబ్, బ్లడ్ బ్యాంక్‌తో పాటు, ప్రత్యేక విభాగంగా మాతాశిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటవుతున్నది.



**రక్తదానంతో వేలాదిమందికి ప్రాణదానం..**

పుట్టిన రోజు ఆడంబరంగా చేయకుండా ఏదైనా ప్రజలకు మేలు జరిగేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించి రక్తదానం చేస్తున్నారు. తాను చేయడమే కాకుం డా అభిమానులు, పార్టీ శ్రేణులు, యువకులు ముందుకొచ్చి వందలాదిగా పాల్గొంటున్నారు. గత 18ఏండ్లుగా నిరంతరంగా రక్తదానం చేస్తూ మరొకరికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది తన జన్మదినం రక్తదాన శిబిరాలు -మిగతా2లో..



# ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదు..

### కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నారాయణపేట పట్టణంలోని బహార్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ కంటి పరీక్షలకై విచ్చేసిన ప్రజలతో ముచ్చటించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన దగ్గర చూపు అద్దాలు అక్కడికక్కడే అందించి దూరపు చూపు అద్దాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని 15 రోజుల్లో సంబంధిత వ్యక్తికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందువల్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కంటి సమస్యలను దూరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన మహ్మద్ అయుబ్‌తాజ్ అనే వృద్ధుడిని దగ్గరుండి ఎమ్మెల్యే కంటి వైద్య పరీక్షలు చేయించారు. వీరికి దూరపు చూపు సమస్యతో పాటు దగ్గర చూపు సమస్య సైతం ఉందని అందువల్ల వీరికి అవసరమైన కంటి అద్దాలను ఆన్‌లైన్‌లో -మిగతా2లో..



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## మల్దకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**మల్దకల్,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ మల్దకల్ పోలీస్ స్టేషన్‌ను విజిట్ చేసి పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి. చంద్రశేఖర్, మల్దకల్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆర్. శేఖర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ



మొక్క నాటుతున్న ఎస్పీ

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియా..



మాఫియాకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి

- సిద్ధాంతాలు లేని పార్టీ బీఆర్ఎస్..
- అవినీతికి కొమ్ము కాస్తున్న రెవెన్యూ పోలీసు వ్యవస్థ..
- అవినీతి అక్రమాలే మంత్రిని ముంచుతాయి..
- ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బీజేపీ ధర్నా..
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి..

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి02 ప్రభాతవార్త:** ఇసుకను, మట్టిని అక్రమంగా తరలిస్తూ మండల పరిధిలోని సంపదను ఇష్టారీతిగా అధికార పార్టీ నాయకులు దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గురువారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గతనెల 25వ తేదీన అక్రమ ఇసుక రవాణాపై తహసిల్దార్‌కు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని గుర్తుచేశారు.మండల కేంద్ర శివారుప్రాంతం పిల్లి వాగులో సుమారు 300ట్రిప్పుల ఇసుక దంపు చేసి ఉండడంతో పాలు నెంబర్ ప్లేటు లేని హిటాచి వాహనాన్ని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు పట్టించడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణాపై తహసిల్దార్ భానుప్రకాష్ ను వివరణ కోరుతుండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయంలోనే బీజేపీ నాయకులపై బూతు దండకాలు అందుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. రెవెన్యూ పోలీసు వ్యవస్థ అధికార పార్టీ నాయకులకు వంతపాడడం సిగ్గుమాలిన చర్యని అభివర్ణించారు. బీఆర్ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలను ప్రశ్నించే హక్కు ప్రతిపక్ష పార్టీగా బీజేపీ కి ఉందని అన్నారు. ఏవానకు ఆ గొడుగు అనే చందంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్న పార్టీకి జై కొడుతూ పార్టీ కండువాలను మార్చి మార్చి వేసుకోని ఎలాంటి ఇజ్జత్ లేకున్నా బీజేపీ పార్టీని విమర్శించడం సరికాదని హితవు పలికారు. ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు చేసే పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. బీజేపీ నాయకులపై దాడులు చేస్తే భయపడకుండా ఎదురుతిరుగుతామని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోని గూండాల్ల వ్యవహరిస్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీ వాళ్లను బూతు మాటలు తిట్టడం గొప్ప కాదని ఆ మాటలు బీఆర్ఎస్ నాయకులకు సరిపోతాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువాను కప్పుకోని అక్రమ సంపాదన చేస్తున్నారన్నారు. పోలీసు స్టేషన్ ముందు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సిద్ధాంతాలు గల పార్టీ బీజేపీని ఎవరు ఏం చేయలేరన్నారు. జిల్లాలో అవినీతి, అక్రమాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు అండగా నిలిచిన మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి,అక్రమాలే కొంపముంచుతాయన్నారు. పెద్దమందడి మండలంలో రోడ్డు వేయకుండానే బీఆర్ఎస్ నాయకులు రూ.50లక్షలు దోచుకున్నారన్నారు.బీఆర్ఎస్ కౌన్సిలర్లే బీఆర్ఎస్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌లపై అవిశ్వాసం పెట్టడానికి సిద్ధమయ్యారని గుర్తుచేశారు. నైతిక విలువలు లేని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు భూకబ్జాలు, ఇసుక మాఫియలతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ బీఆర్ఎస్ నాయకుల జేబులు నింపుకుంటున్నారని అన్నారు. బీజేపీ పార్టీ నాయకులపై అసభ్య కర పదాలు ఉపయోగించిన బీఆర్ఎస్ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతి చేయకపోతే బహిరంగ చర్చకు రావాలని అన్నారు. అధికార పార్టీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అవినీతి ఆపే వరకు పోరాటాలు చేయడానికి బీజేపీ పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ఇసుకను రవాణా చేయడం ద్వారా ఆన్‌లైన్ లో ఇసుక బుకింగ్ కావడంలేదని తెలిపారు. గతంలోని ప్రభుత్వాలు దారుణమైన పాలన చేయలేదని గుర్తు చేశారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చింది సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్చార్జీ శ్రీశైలం, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు నారాయణ, బుద్దన్న, శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీజేపీ పార్టీ మండల నాయకులు రామిరెడ్డి, ఆశన్న, సత్యం, ఆంజనేయులు, శివశంకర్,రామచందర్, పురుషోత్తం, హరికృష్ణ,రాఘవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.












## కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన



**కల్వకుర్తి,ఫిబ్రవరి02 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం కల్వకుర్తి పట్టణం లోని 7వ వార్డులో శుక్రవారం ప్రారంభం కానునంది. గురువారం కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించి కరపత్రాలను అందించారు. శుక్రవారం ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారు చూయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సుజానమ్మ, ఆశా వర్కర్లు దున్న సురేష్, ఝాన్సీ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం..



**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** అంధత్వ నివారణే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో గురువారం 120మంది కంటి పరీక్షలు చేయించుకోగా ఇద్దరికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఆరు గురికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం రేఫర్. ఎనిమిది మందిలో క్యాటరాక్ట్ కేసులు గుర్తించడం జరిగింది ని శ్రీరంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాముడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పర్య వేక్షించిన గ్రామ సర్పంచ్ సునితరాజశేఖర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన కార్యక్రమం శేరుపల్లి గ్రామంలో విజయవంతంగా నడుస్తుందని ఆశ వర్కర్లు. ఏఎన్ఎమ్ లు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. దీంతో ప్రజల నుండి ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, మండల నోడల్ అధికారులు కంటి వెలుగు శిబిరాలను సందర్శించి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఆర్థిక స్థోమత లేక వైద్య పరీక్షలు చేయించుకోలేక నిరుపేదల్లో కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ధైర్యాన్ని నింపుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామస్తులు అందరు తప్పకుండా పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీకి నిధులు తగ్గించడం అన్యాయం..




**అమరచింత,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత ఏడాదికన్నా పూర్తిగా బడ్జెట్‌లో నిధులు తగ్గించడం కేంద్ర ప్రభుత్వానికి తగదని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రైతు సంఘంఆల ఆధ్వర్యంలో కేంద్ర ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ బస్టాండ్‌లో రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిహామికి గత బడ్జెట్‌లో రూ.89వేల కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో రూ.60వేల కోట్లు కేటాయించడం అన్యాయమని వారు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రధానమంత్రి బడ్జెట్ పై పునరాలోచన చేయాలని విద్య వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రవేశ పెట్టిన బడ్జెట్ మేధావులు విద్యార్థులు, రైతులు, కార్మికులు వ్యతిరేకించారని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి..



**జల్లాఘణపురం,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వాలంటరీ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్, సీఐటీయు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో భైఠాయించి నిరసన తెలిపారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల వైద్య అధికారి శరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల నాయకురాలు ఇందిర మాట్లాడుతూ రేపటి నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆశ వర్కర్ల సమస్యలపై సమస్యల పరిష్కారం దిశగా చర్చలు జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో 26వేల మంది ఆశ వర్కర్లు పని చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలరే ఆరోగ్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములుగా ఆశవర్కర్లు నిలిచారని తెలిపారు. ఆశవర్కర్లు చాలా మంది బడుగు బలహీన వర్గాలకు చెందినవారు అని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరోగ్య పథకాలు కంటివెలుగు, లెప్రసీ పనుల్లో ఆశాలు రాత్రి పగలు లని తేడా లేకుండా పని చేస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని డిమాండ్ చేశారు. అధికారుల వేదింపులు అరికట్టి ఆశాలకు ప్రసూతి సెలవులు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగులను విస్మరించిన కేంద్ర బడ్జెట్

**-నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగులను విస్మరించిందని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ వికలాంగులకు ఈబడ్జెట్‌లో గతసంవత్సరం కంటే భిన్నంగా ఉందని, ఇంక్లూసివ్ ఇండియా వంటి వాటిని విస్మరించారు. వికలాంగులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వంకు వికలాంగుల సంక్షేమం కోసం మాట్లాడే హక్కు ఎక్కడదని, గత సంవత్సరంతో పోల్చితే కేవలం 1 పెరుగుదల మాత్రమే ఉందని, 2022-2023కి కేటాయించిన మొత్తం రూ.196 కోట్లకు వికలాంగుల చట్టం అమలు పథకానికి గత సంవత్సరం బడ్జెట్ కంటే ఈ సంవత్సరం 90కోట్లకు తగ్గించడం కలకలం రేపుతోందన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు వికలాంగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సాయిలు, రామచంద్రం, కుర్మయ్య, పరుశరాములు, నాగరాజు, రాజేంర్, రాము, గణేష్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**మిడ్జిల్ జడ్పీటిసి శశిరేఖ బాలు**



**మిడ్జిల్,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** నేడు ప్రియతమ నేత జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జడ్చర్ల శాసనసభ్యులు డా.సి.లక్ష్మారెడ్డి జన్మ దినాన్ని ఘనంగా నిర్వహిద్దామని మిడ్జిల్ మండల జడ్పీటిసి శశిరేఖ బాలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ ముందుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడి పెళ్లి పత్రికల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ గ్రామాల నుండి జడ్చర్లకు తరలి వచ్చి యువకులు, కార్యకర్తలు, శ్రేయోభి లాషులు రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ దేవదాసునా యుడు, సువార్త రాజు,పరంజ్యోతి, విజయ్ కుమార్, బిఆర్ఎస్‌నాయకులు బాలు, వెంకటయ్య, కార్మిక సంఘం మండల అధ్యక్షులు దానియేల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాజేశ్ కుమార్‌లు ఉన్నారు.

## విద్యార్థినిని అభినందించిన పాఠశాల సిబ్బంది



**రాజాపూర్,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** పట్టణంలో నిర్వహించిన 30వ జాతీయ బాలల వైజ్ఞానిక సదస్సు (ఎన్‌సిఎస్‌సి)లో పాల్గొని అందులో బంగారు పతకం సాధించిన రాజాపూర్ మండల కేంద్రంలోని అగస్త్య విద్యాలయ పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థిని డి. మైథిలి, జనవరి 27 నుంచి 31 వరకు (ఐదురోజులు) జరిగిన ఈకార్యక్రమంలో నిజ జీవితంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించే విధంగా బాటిల్ బ్రిక్స్ అనే అంశంలో జాతీయ స్థాయికి ఎంపికై బంగారు పతకం సాధించిన సందర్భంగా గుజరాత్ సైన్స్ సిటి డైరెక్టర్ సురేందర్ బెనర్జీ, సెక్రెటరీ నరోత్తం సాహ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ గుజరాత్ బొటానికల్ యూనివర్సిటీ వారు అభినందించారు. అలాగే ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి వేదికలు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేసినట్లయితే మరింత మంది విద్యార్థి బాల మేధావులు భవిష్యత్తులో తయారు అవుతారని అభిప్రాయపడ్డారు. అలాగే పాఠశాలకి జాతీయ స్థాయిలో పేరు రావడానికి కారణమైన గైడ్ టీచర్స్ రాజ్‌కుమార్, అచలలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయుల బృందం,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి పనుల పురోగతిని పెంచాలి...



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మనుచౌదరి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని హంగులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ మనుచౌదరి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు - మన బడి పనుల పురోగతి, ఎఫ్టీఓల జనరేట్, మోడల్ స్కూల్స్ పనుల పురోగతి, తదితర అంశాలపై విద్య, ఇంజనీర్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తైన సివిల్ వర్క్స్‌తో పాటు పెయింటింగ్, సంప్ టాయిలెట్లు,కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్, ఫినిషింగ్ తదితర పనులు సొంత ఇంటి పని తరహాలోనే పాఠశాలల్లోను మౌళిక సదుపాయాల కల్పన ఉండేలా చొరవ చూపాలని సంబంధిత ఎంఈఓలకు సూచించారు. మన ఊరు - మన బడిలో చేపట్టిన మోడల్ స్కూల్స్‌ను ఈ నెల 15లోగా అన్ని హంగులతో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పనుల్లో జాప్యం జరిగిందని, పనులను నాణ్యతతో చేపడుతూ సత్వరమే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యంపై పలు నియోజకవర్గాల ఈఈలు, డీఈల పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. వచ్చే వారం వరకు చూస్తామని, అప్పటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తైన పనులకు వెంటనే (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్)లను అప్‌లోడ్ చేయాలని సూచించారు. పాఠశాల పెయింటింగ్ అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం సూచించిన కలర్ కోడ్ రంగులు వేయాలన్నారు. సమావేశంలో డీఈఓ గోవిందరాజులు, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు దామోదర్‌రావు, డీఈలు ప్రతాప్, దుర్గప్రసాద్, ఎంఈఓలు, విద్యాశాఖ కోఆర్డినేటర్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఎస్జీటీల పదోన్నతులకు సర్వీస్ వెరిఫికేషన్:డీఈఓ



సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఉపాధ్యాయులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ధృవపత్రాల పరిశీలన గురువారం ప్రారంభమైంది. డీఈఓ డాక్టర్ యం.గోవిందరాజులు సర్టిఫికెట్లను పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పరిశీలన సాయంత్రం వరకు కొనసాగింది. గణితం, ఫిజిక్స్, జీవశాస్త్రం సబ్జెక్టుల వారిగా పదోన్నతులు పొందనున్న ఎస్జీటీల ధృవపత్రాల పరిశీలన గురువారంతో ముగిసింది. సాంఘీక శాస్త్రం, ఇంగ్లీష్, ఎల్.ఎఫ్.ఎల్ విభాగాల్లో పదోన్నతి పొందే ఎస్జీటీల సర్వీస్ వెరిఫికేషన్ శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. లోకల్ బాడీ మరియు ప్రభుత్వ విభాగాల్లో దాదాపుగా 195 మందికి పదోన్నతి అవకాశం ఉండగా ఒకటి నిష్పత్తి మూడు ప్రకారం సర్టిఫికెట్ల పరిశీలనకు సుమారు 901 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు రెండు రోజుల సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కానున్నట్లు డీఈఓ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు ఖాలీలు, ఉపాధ్యాయుల సీనియర్ జాబితాలో ఏలాంటి లోటు పాటు లేకుండా సీనియారిటి జాబితాలో ఎప్పటికప్పుడు తప్పులను సరిచేస్తూ అర్హులైన ఉపాధ్యాయులకే పదోన్నతులు ఇచ్చేలా వెరిఫికేషన్ చేస్తున్నందుకు పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎసీ రాజశేఖర్‌రావు, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి రాజేశ్వర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది రవికుమార్‌యాదవ్, కృష్ణారెడ్డి, ప్రసాద్‌గౌడ్, వెంకటేశ్వర శెట్టి, వెంకట్, సునిల్, సాయి, విశ్వనాథ్, కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మానవ మనుగడలో గొప్పదానం... అన్నదానం




అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**మానవ మనుగడలో గొప్పదానం అన్నదామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి కోశాధికారి దుగ్గి వెంకటేష్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కల్వకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన మీల్స్ మరియు వీల్స్ అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి సభ్యులు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 300 మంది పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జాయింట్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, సభ్యులు తర్నికల్ శ్రీనివాస్, గోవిందు శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, గోవింద్ కృష్ణయ్య, గుబ్బ కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, బాదం రఘు తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట..

**-ఎల్‌ఓసీ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం -నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎల్‌ఓసీ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలం పాపగల్ గ్రామానికి చెందిన కేంగురి సింధూజ గత కొన్ని రోజులుగా గుండె వ్యాధితో బాధపడుూ మెరుగైన వైద్యానికి ఎమ్మెల్యే మర్రిని సంప్రదించగా... తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ.1.50లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేద ప్రజల మెరుగైన వైద్యానికి భరోసా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం...



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం జేడిపల్లి తాండకు చెందిన శ్రీనునాయక్‌కు మంజూరైన రూ.1లక్ష ఎల్‌ఓసీ చెక్కును, తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సుమతికి మంజూరైన రూ.12వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జెడ్పీటీసీ తోడేటి అశోక్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదు..

మొదటిపేజీ తరువాయి భాగం..



ఎమ్మెల్యే మహిళకు అద్దాలు కళ్లకు తొడుగుతున్న దృశ్యం

నమోదు చేసి తెప్పించాల్సి ఉంటుందని వైద్యుడు తెలిపారు. అక్కడే ఉన్న దూలం మణెమ్మ అనే మహిళను సైతం ఎమ్మెల్యే దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు. వీరికి దగ్గర చూపు సమస్య ఉందని గుర్తించిన వైద్యులు +1 కంటి అద్దాలను ఇవ్వగా ఎమ్మెల్యే మహిళ కళ్లకు తొడిగించారు. అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సదరు మహిళ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అదే పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో 24 కంటి వైద్య బృందాలు షెడ్యూలు ప్రకారం శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ కంటి పరీక్షలు చేయించుకుని తమకు సరిపడా కంటి అద్దాలు ఉచితంగా పొందాలని సూచించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునిత, వార్డు కౌన్సిలర్ తదితులు వెంట ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ బుక్స్ అందజేత

**అడ్డాకుల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తన తండ్రి జ్ఞాపకార్థం ఆల రఘుపతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వ తరగతి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ బుక్స్‌ను 33 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినయ విధేయ లక్ష్మన్న..!

ఏర్పాటు చేస్తు న్నారు. ఇందులో భాగం గా జడ్చర్లలోని గంజి మార్కెట్ యార్డులో శుక్ర వారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహ ణకు ఏర్పాట్లు చేశారు.

**ఒక్క పార్కు లేకుండేది..**



జడ్చర్ల పట్టణంలో పార్కులు ఒక్కటి కూడా లేకుండేది. ఈ విషయాన్ని గుర్తించి ప్రస్తుతం 18 పార్కులు అందుబాటులోకి వచ్చాయి. పిల్ల లు పెద్దలు సేదతీరడమే కాకుండా, వాకింగ్ ట్రాక్‌తోపాటు పలుచోట్ల ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశా రు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో నీళ్లు, కరెంట్, ఉపాధికి ఇబ్బందులు తొలగిపోయాయి. చెరువులను మినీ ట్యాంక్‌బండ్‌లుగా మార్చి పట్టణానికే కొత్తరూపం తీసుకొచ్చారు. రోడ్లు చాలా విస్తారంగా మారాయి. - కోట్ల ప్రశాంత్‌రెడ్డి,కౌన్సిలర్,24వ వార్డు జడ్చర్ల

## నేడు శివాలయంలో గణపతి, కుమారస్వామి, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ట..

**శ్రీరంగాపురం,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెంకటాపురం వెళ్లే రహదారిలో ఉండే ఆది బసవన్న స్వామి శివాలయంలో నేడు గణపతి, కుమారస్వామి, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ట శివ స్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని శివ స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.

## టీబీ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ..



**అమరచింత,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** టీబీ వ్యాధి ఉన్నవారు. క్రమం తప్పకుకుండా మందులను వాడితే టీబీ నయం అవుతుందని ఆత్మకూర్ సీఐ కె. రత్నం, స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో డీఎమ్ ఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్థులకు డీఎమ్ ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలసరిపడే మందులు వంట సామాగ్రి ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిస్సార్, వసంత, హెల్త్ సూపర్‌వజర్ సురేందర్ గౌడ్, శ్రీదేవి,రాజు, రెడ్‌క్రాస్ సభ్యులు కలాంపాష, శ్యామ్, పోతురాము, పాల్గొన్నారు.

## అఖండ బజన, అభిషేకం కరపత్రావిష్కరణ..



**పెబ్బేరు,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 15వ తేదీన జరిగే 12గంటల పాటు అభిషేకాలు, 12 గంటల పాటు భజన కార్యక్రమాలపై ఆహ్వాన కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు, అచలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ రోజు జరిగే కార్యక్రమాలకు తెలుగు రెండు రాష్ట్రాల భజన బృందాలు, హిందూ బంధువులు అందరు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## కొత్త గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి చేయూత



**వెల్దండ,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొత్త గ్రామానికి చెందిన వీరమల్ల లింగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను కొత్త గ్రామ సేవా సమితి అధ్యక్షులు పానుగోటి రవీందర్‌రావు గురువారం పరామర్శించి 25కిలోల బియ్యంతో పాటు 9 రకాల నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో భూత్కురి మల్లేష్, వెంకటయ్య, అర్జున్, రవీందర్, యాదయ్య, సహదేవ్, నర్సింహ్మాతో పాటు తదితరులు ఉన్నారు.

## వాటర్‌మెన్ బాలరాజును పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటిలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న బాలరాజు అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గురువారం బాలరాజును ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## కానాయపల్లిలో శివస్వాముల మహాపడిపూజ



**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కానాయపల్లి గ్రామంలో గురువారం శివస్వాముల గురుస్వామి శివకుమార్ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగలా సాగింది. శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి మెట్ల పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా స్వామివారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది మెట్లపూ జ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టు గ్రామా ల ప్రజలు శివస్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శివస్వాము ల పాటలు, భజనలు, కీర్తనలతో కానాయపల్లి గ్రామమంతా శివనామ స్మరణతో మారుమోగిపోయింది. కార్యక్రమంలో గురుస్వామి హోటల్ యాదయ్య, శివస్వాములు నర్వ రమేష్, నాగరాజుగౌడ్, జి. వీరేష్, కె. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన అంజనగిరి క్షేత్రం

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంజనగిరి క్షేత్రం గట్టుకాడిపల్లిలో శ్రీలక్ష్మీ అలర్మేల్ మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. కళ్యాణోత్సవంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. మొదటి సారిగా ఆలయం ఆవరణలో 108 గుంటలతో వచ్చిన పందిరి ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.గురువారంధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించి సింహ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. గురువారం రాత్రి వెంకటేశ్వర స్వామి గరుడసేవతో పాటు స్వామి వారికి అమ్మవారికి ఎదురుకోలు కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయ ఆవరణలో బలిహరణం చేసి కల్పవృక్ష వాహనం పై స్వామి వారిని ఊరేగిస్తారు. అనంతరం తిరు కళ్యాణ మహోత్సవం, పుష్పయాగం నిర్వహించి స్వామి వారి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పుష్పరథంపై స్వామి వారిని అలంకరించి హనుమంత సేవ నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు. శనివారం వెంకటేశ్వర స్వామికి గజవాహనం పై మహాసుదర్శన హావనం గావించి హంస వాహనం పై ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం స్వామివారిని సూర్యప్రభ వాహనంపై ఊరేగించి వెంకటేశ్వర స్వామికి అభిషేకం చేస్తూ సాయంకాలం చంద్రప్రభ వాహనంపై ఊరేగించ నున్నారు. అనంతరం రాత్రి 11గంటలకు రథోత్సవ కార్యక్రమానికి కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. సోమవారం బలిహారం అనంతరం అశ్వ వాహనం పై వెంకటేశ్వర స్వామిని ఊరేగించి అవబృద స్నానం చేయు స్వామిని మహాపూర్ణాహుతితో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వేదపండితులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు స్వామి వారిని శేష వాహనంపై ఊరేగించి ధ్వజ వాహారోహనం, సప్తవరణాలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయం ఆవరణలో రెండు రోజుల పాటు మహాన్న దాన కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించడా నికి మండల పరిధిలోని గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుండి అశేషజనవాహినిదర్శించుకోనున్నారనిఆలయకమిటీనిర్వాహకులు తెలిపారు.



గట్టుకాడిపల్లి అంజనగిరిక్షేత్ర వెంకటేశ్వరస్వామి ఆలయం

# ఉపాధి హామీకి ఉరేసిన కేంద్ర ప్రభుత్వం

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం కంటే 35% పైబడి నిధులను తగ్గించడం జరిగిందని రూ.89వేలకోట్ల నుండి రూ.60వేల కోట్లకు తగ్గించడం జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి సంవత్సరం భూమిలేని నిరు పేదలు కూలీ మీదనే ఆధారపడి బ్రతికే కుటుంబాలకు జీవనోపాధి కల్పించేటివంటి ముఖ్యమైన పథకం ఉపాధి హామి పథకం. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్టుబడి దారు లకు భూస్వాములకు కొమ్ముకాసే విధంగా కోట్లాది రూపాయలను రాయితీలిస్తూ బడ్జెట్ లో 60% పైబడి వీరిద్దరికి కేటాయింపులు చేసి కూలీలకు మొండి చేయి చూపి నట్టేట ముంచే విధంగా నేడు బడ్జెట్ లో కేటా యింపులు చేయడం జరిగింది. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ,వాణిజ్య పంటలు పెరిగిపోతున్న సంద ర్భంలో వ్యవసాయంలో పనులు దొరకడం లేదు కూలీ లకు చేతినిండా పని కల్పించాలంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం రూ.1,80 కోట్లు కేటాయించాలి, ప్రతి జాబ్ కార్డుకు 200రోజుల పని దినాలు, రూ.600కూలీని కూడా ప్రకటించాలి,తక్షణమే బడ్జెట్‌ను సవరణ చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా కాకుండా ఉపాధిని కల్పించే పథకంగా గుర్తించి నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రం పాలకేంద్రం దగ్గర వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులనుదహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, అంజిరెడ్డి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న జిల్లా కార్మిక సంఘం కార్యదర్శి మేకల ఆంజనేయులు

## అతిథి అధ్యాపకుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** తాత్కాలిక అతిథి అధ్యా పకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తాన ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించడానికి అర్హులైన అభ్యర్థులు ధర ఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు దారులు ఎంఎ ఇంగ్లీష్ పూర్తి చేసి ఉండి కనిష్టంగా 55శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4 గంట ల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఘనంగా శ్రీవాసవిమాత దేవాలయంలో ద్విదశాబ్ది ఉత్సవాలు

**మల్దకల్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాల యంలో వాసవి ప్రతిష్ట జరిగి గురువారం నాటికి 20 సంవత్సరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గం.లకు శ్రీ గణపతిపూజ, అభిషేకం, శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దర్శనం, ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు శ్రీ వాసవి సన్నిధిలో శ్రీలక్ష్మి శ్రీసరస్వతి, శ్రీ దుర్గా హోమాలు జరిగాయి. అనంతరం హోమంలో కూర్చున్న దాతలకు సన్మానం, శ్రీ భీమేశ్వర భజర మండలి వారిచే భజన, సాయంత్రం 6గం.లకు కుంకుమార్చన,సాయంత్రం 7 గం.లకు శ్రీ వాసవి మాతకు నరహరి పద్మ వెంకటేష్ చేయించిన పల్లకిసేవ ఉంటుందన్నారు. రాత్రి 8 గం.లకు శ్రీ వాసవి మాతకు ఇల్లూరి పద్మ అశోక్ చేయించిన ఉయ్యాలలో పవళింపు సేవ, రాత్రి 9 గం.లకు మహామంగళహారతి కార్యక్రమాలనికి హోమం రుత్వికులు రమేషాచార్యులు చేశారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మనసాని నాగరాజు, బాదం శ్రీని వాసులు, మారం నాగరాజు, నరహరి, వెంకటేష్, పద్మనాభంశెట్టి, నరహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**వెల్దండ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వరి పంట 30 నుంచి 35 రోజుల దశలో ఉంద ని, పంటకు సస్యరక్షణ చర్య లు చేపట్టాలని మండల వ్యవసాయా ధికారి తనూజరాజ్ అన్నారు. మండల పరిధిలోని కోనేటివాడ తండాలో వరి పంటను మండల వ్యవసాయాధికారి మంజుల, ఏఈఓ డాక్యానాయక్‌లతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు ఉధృతంగా ఉందని, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ అనే మందును 120 గ్రాములు ఎకరానికి లేదా టెబుకో నజోల్+ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్+120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నికి పిచికారి చేయాలని, కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాంత్ర నిల్‌పోల్ గుళికలు ఎకరానికి 4 కిలోలు చల్లాలన్నారు.



వరి పంటలను పరిశీలిస్తున్న ఏఓ తనూజరాజ్

## బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తుల ధర్నా



జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

**వెల్దండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి కొట్ర చౌరస్తా వద్ద తిమ్మినోనిపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బీటీ రోడ్డు ప్రతిపాదనలు పంపిస్తే అనుమతులు రాకుండా అడ్డుకున్నారని దుయ్య బట్టారు. ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. బీటీ రోడ్డు మంజూరు చేయకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు హరికిషన్‌నాయక్, రాజు, చింతల యాదగిరిరెడ్డి, రవి, రమాకాంత్, మహేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

**వెల్దండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తాండకు చెందిన బాణావత్ రమేష్‌కుమారుడు ఎల్బీనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.5వేలను వార్డు సభ్యులు ఇస్లావత్ విదేష్‌నాయక్ ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో రమేష్, పాండునాయక్ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘనసత్కారం

**కొత్తకోట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దూపం ఈశ్వర్ ఎంపికకావడంతో గురు వారం పట్టణానికి చెందిన ఆ సంఘం నేతలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.రాజు, ఎల్లప్ప, గణేష్, జహంగీర్‌బాబు, భీమన్న, శంకర్, బీచుపల్లి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మన్యంకొండ శ్రీవెంకటేశ్వరస్వామి హంసవాహనసేవ

**దేవరకద్ర,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారవ రాత్రి స్వామివారి హంసవాహనసేవను అంగరంగా వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి స్వామివారి వివిధ సేవలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాల రెండవ రోజు ఈ విధంగా హంసవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండ పం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామస్మరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కది లింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజ లను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకె ళ్ళారు.అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకా లు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పుర స్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.



మన్యంకొండలో స్వామివారి హంసవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో బ్రహ్మోత్సవాల హంసవాహనసేవ సందర్భంగా స్వామి వారు హంసవాహనంపై ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివ చ్చారు.ఈ కార్యక్రమంలోదేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానంద చారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

### -ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.తారాసింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లా డుతూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2023 బడ్జెట్‌లో ఇటీవల కాలంలో లెవనెత్తిన దాదాపు అన్ని విద్యారంగ అవసరాలను మరియు దేశ విద్యా ర్థుల, సంస్థల డిమాండ్లను విస్మరించిందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విద్య రంగానికి ఈ బడ్జెట్‌లో నిర్ధిష్ట ప్రకటనలు ఏమి బీజేపీ ప్రభుత్వం చేయలే దని, ఇది ప్రభుత్వం విద్యపై ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్ మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా ప్రభుత్వ విద్య అనే పదాన్ని ప్రస్తావించలేదని, దీనిని బట్టి ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క అత్యంత విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌పై ఎస్ఎఫ్ఐ అత్యంత తీవ్రమైన నిరసన తెలియజేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేసిందని,ఐఐటీ హైదరాబాద్ మను, టిస్ లాంటి విద్యా సంస్థల అభివృద్ధి కోసం తగిన బడ్జెట్ లేదని దుయ్యబట్టారు. గిరిజన యూనివర్సి టికి కేవలం39కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని, మధ్యాహ్న భోజనం కోసం ఎలాంటి బడ్జెట్ లేదన్నారు. తెలంగాణ విద్యారంగానికి ఎస్ఎఫ్ఐగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రాజేష్, రామకృష్ణ, అభిలాష్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.తారాసింగ్

# వ్యవసాయానికి బడ్జెట్‌లో కోతలు విధించడం దుర్మార్గం

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** వ్యవసాయానికి బడ్జెట్ లో కోతలు విధించడం దుర్మార్గమని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి రూ.1,15,531.79 కోట్లు కేటాయించి దన్నారు. ఇందులో వ్యవసాయానికి రూ.71,378 కోట్లు మాత్రమే కేటా యించింది మిగిలిన నిధులు పథకాలకు కేటాయించదని తెలిపారు. పథ కాల పేర్లు మార్చిందని 2022–23 సంవత్సరం రూ.1,24కోట్లు కేటాయిందన్నారు.ఇందులో రైతులకు వడ్డీ మాఫీ రూ.19, 550కోట్లు కిసాన్ సమ్మన్ రూ.68కోట్లు ఫసల్ భీమా రూ.15, 500 కోట్లు మార్కెట్ జోక్యం రూ.500కోట్ల కింద కేటాయింపు చేశారు. గతంలో రూ.16లక్షలు ప్రక టించి ఆర్థికమంత్రి ప్రకటన పత్రికల కే పరిమితంఅయిందని గుర్తు చేశారు. రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వల్ల బ్యాంకులు రుణాలు ఇవ్వ డానికి ముందు కు రావడం లేదని మార్కెట్లో కనీస మద్దతు ధరలు అమలు జరగడం లేదని ఏటా రైతులు వేల కోట్లు నష్టపోతున్నారని వాపోయారు. ప్రభుత్వం కొనుగోలు సంస్థలు, ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై రైతు లను దివాలా తీయిస్తున్నారని అన్నారు. బడ్జెట్‌లో మార్కెట్‌జోక్యంపథకం కింద రూ.500 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కనీసం రైతు ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి అనుగుణంగా నిధులు కేటాయించి నప్పటికీ తిరిగి అమ్మిన తరువాత ప్రభుత్వా నికి వ్యయం చేసిన నిధులు వస్తాయి రైతులకు ప్రయోజ నం ఉంటుందని అన్నారు.ఈ పరిస్తితులను గమనించి వ్యవసాయ బడ్జెట్ నె పున:పరిశీలించాలని డిమాండ్ చేశారు.లేని యెడల రైతులను పెద్దఎత్తున సమకూర్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి

# ఘనంగా శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడుకలు



దేవరకద్రలో శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం యంపీపీ రమాదేవి భర్త,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండ లంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్‌కు పూలమాలలు వేసి సన్మానించారు. కేక్‌లు కట్‌చేసి సంబరాలను జరుపుకొన్నారు. అలాగే మండలంలోని వీరగురు ఆటోయూనియన్ అధ్వర్యంలో కూడ శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడు కలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాముతో పాటు సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో:** దేవరకద్రలో గురువారం యంపీపీ రమా దేవి భర్త,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ జన్మదిన వేడుకలను 1985–86 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వవిద్యార్థులు,స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్‌కు ఆయన స్నేహితులు పూలమాలలు వేయడంతో పాటు కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో పూర్వవిద్యార్థులు,స్నేహితులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

**జడ్చర్ల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి జన్మదినం సంద ర్భంగా గురువారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి జడ్చర్ల పట్టణంలోని మనసేవా సమితి సభ్యులకు కుట్టు మిష న్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మ దినం సందర్భంగా మనసేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించాలని కోరారు. మహి ళలు కూడా పురుషులతో సమానంగా స్వయం ఉపాధిలో రాణించేలా కృషి చేయాల న్నారు. సంస్థ సభ్యులు కుట్టుమిషన్ సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు.కుట్టుమిషన్ల శిక్షణ పేద మహిళ లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మనసేవా సమితి అధ్యక్షులు వి. వేణు గోపాలచారి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారి రఘుమారెడ్డి, సభ్యులు మహేష్, శ్రీశైలం, పావని, సబిత, రాధ,సుష్మ పాల్గొన్నారు.



కుట్టుమిషన్లను అందజేస్తున్న దృశ్యం

## గండీడ్ మండల రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**గండీడ్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురు వారం గండీడ్ మండల రేషన్ డీలర్ల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా గోపాల్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటయ్య, కార్య దర్శిగా పి.జనార్ధన్‌రెడ్డి, అదేవిధంగా గౌరవాధ్యక్షులు ప్రవీణ్, గోవర్ధన్‌రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడు ఏడీలర్‌కు సమస్యలు వచ్చినా కలిసి పరిష్కరించుకుందామని తెలిపారు.



## ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** బీఎస్పీ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు కు వ్యతి రేకంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నాగనమోని చెన్నరాములు ముది రాజ్ నాయకత్వంలో ఆయన దిష్టిబొమ్మను దగ్దం చేయడం జరిగింది. బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ జీ కుమారీ మాయావతి పై. రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీన్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి నందుకు నిరసన తెలిపారు. రాస్తారోకో వల్ల ట్రాఫిక్ స్తంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపసుల రామ కృష్ణ, జిల్లా ఇన్చార్జి గణపురం కృష్ణ హాజరై మాట్లాడారు. రాజకీయ బచ్చా, దొరల గడీల కాపలా కుక్క, చెంచాగాడు గువ్వల బాలరాజు నోరు అదుపులో పెట్టుకోకపోతే, వెంటనే క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. భారతదేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజికంగా పరివర్తనకోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాయవతిని విమర్శించే అర్హత గానీ, పోలీస్ అడిషనల్ డీజీపీ గా పనిచేసి గురుకులాల కార్యదర్శిగా పనిచేసి మంచిపేరు సంపా దించుకున్న డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ని విమర్శించే స్థాయి నీది కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి. ప్రధాన కార్యదర్శి మిద్దె మహేష్, కార్యదర్శి మొల్గర తిరుమలేష్‌చ అసెంబ్లీ అధ్య క్షులు గట్టుమన్నెం, ప్రధాన కార్యదర్శి శ్రీరంగాపురం ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి,పెబ్బేరు మండల మహిళా కన్వీనర్ బండారు సుజాత, అన్ని మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వరుని కళ్యాణం

**కొత్తకోట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని వెంకటగిరి క్షేత్రం నందు భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. గురువారం బేరి పూజ, దేవత ఆహ్వానం,అగ్నిప్రతిష్ట, హోమం, బలిహరణ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడిశెట్టి,శ్రీనివాసులు, సింగరయ్య పాల్గొన్నారు.

## శివస్వాముల అన్నదానానికై విరాళం



**కొత్తకోట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పట్టణంలోని అంబ భవాని ఆలయంలో శివస్వాముల నిత్యాన్నదానానికై గురువారం ఎల్లంపల్లి శేఖర్ రెడ్డి రూ.10,116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే వెంకటేశ్వర్ రెడ్డి రూ.5,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనుజీ, నందు, శాంతి రెడ్డి, రాఘవరెడ్డి, దేవేందర్‌గౌడ్, దస్తగిరి, నారాయణ,బాలుచారి తది తరులు పాల్గొన్నారు.

## ముగిసిన హజ్రత్ శేఖ్ మొహియొద్దీన్ బాబా ఉర్సుఉత్సవాలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ ఏరియా లోని హజ్రత్ శేఖ్ మొహియొద్దీన్ బాబా ఉర్సు వేడుకల్లో భాగంగా బుధ వారం రాత్రి సాహెబ్ గంధోత్సవాన్ని అంగరంగా వైభవంగా ప్రారంభమ య్యాయి, ప్రతి ఏడాది సాహెబ్ ఉర్సువేడుకలను అత్యంత ఘనంగా నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాహెబ్ 38వ ఉర్సు వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సాంప్ర దాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాహెబ్ దర్గాలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గుసూలె షరీఫ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. సాహెబ్ దర్గాపై పూలఛాదర్‌లు కప్పి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్గా సజ్జాదెనషీన్ మొహ్మద్ మక్దూమ్‌బాబా అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. చాలా మంది ఇదే విధంగా దర్గాపై పూలఛాదర్‌లు కప్పి తమ మొక్కులు తీర్చుకు న్నారు.ఫాతెహాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాలనుండి భక్తులు,సాహెబ్ మురీద్‌లు అధికసంఖ్యలో పాల్గొ న్నారు.ఉర్సులో భాగంగా ఖత్మేఖురాన్ తదతర కార్యక్రమాలను నిర్వహించారు.

# సర్పంచ్‌ల పాలనకు నాలుగేళ్లు పూర్తి

● మరో ఏడాది పాటు సర్పంచ్‌ల పదవికాలం

● ఏకగ్రీవ పంచాయతీలకు మంజూరు కాని నజరానా నిధులు



సర్పంచ్‌గా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎర్రవల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచ్ జోగుల రవి

**ఇటిక్యాల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 29 గ్రామాల సర్పంచ్‌ల పాలనకు నేటితో నాలుగేళ్లు పూర్తి చేసుకున్నారు. వీరి పదవికాలం 2024 వచ్చే ఏడాది జనవరి నెలాఖరు వరకు ఉండ నుంది. అదేవిధంగా గ్రామాలలో సర్పంచ్‌ల ఎన్నికలు ఏకగ్రీవమైతే ప్రభుత్వం తరపున గ్రామాల అభివృద్ధికి నజరానాగా పెద్ద పంచా యతీలు అయితే 15 లక్షల నుండి 25 లక్షల వరకు నిధులను మం జూరు చేస్తుంది. చిన్న పంచాయతీలు అయితే 15 లక్షల వరకు నజరానా నిధులు మంజూరు చేస్తుంది. కానీ నాలుగేళ్ల సర్పంచ్‌ల పదవి కాలం పూర్తవుతున్న ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం నజ రానా నిధులు మంజూరు చేయలేదని ఏకగ్రీవ పంచాయతీ సర్పంచ లు ఎదురుచూస్తున్నారు.సర్పంచ్‌ల ఎన్నికలు 2019 జనవరి నెలలో విడతల వారిగా జిల్లాలో సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించి అదేరోజు మధ్యాహ్న సమయంలో కౌంటింగ్ పూర్తి చేసి గెలిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా ప్రకటించడంతో ఆ గ్రామాలకు గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. రెండు రోజుల తర్వాత అనగా 2019 ఫిబ్రవరి 2వ తేదీన గ్రామ పంచాయతీలో గ్రామాల ప్రత్యేక అధికారుల సమక్షంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అప్పటినుండి నాలుగేళ్లపాటు గ్రా మాల అభివృద్ధి కేంద్రం. రాష్ట్ర నిధులు, అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచ్‌లు చేపట్టారు. గ్రామాలలో పల్లె ప్రగతి ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చివేశారు. పాడైపోయ నిరుపయో గంగా ఉన్న ఇళ్లను తొలగించి అలాగే రహదారుల వెంట మొకకలు నాటడం, వైకుంఠధామాలు, రైతువేదికలు, సిసి రోడ్లు, వైకుంఠదామాలు, రైతు వేది కలు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ఏర్పా టు, గ్రామపంచాయతీకి కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేసి వాటి ద్వారా గ్రామంలో చెత్తను సేకరించడం పారి శుద్ధ్య కార్మికుల నియామకం చేపట్టి వారి ద్వారా గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం చేపడుతూ వస్తు న్నారు. అదేవిధంగా ఇంకా పలు రకాల పనులు నాలుగేళ్లుగా సర్పం చ్‌లు నిర్వహించారు. సకాలంలో చేసిన పనులకు బిల్లులు అందక చాలామంది సర్పంచ్‌లు అవస్థలు పడి అప్పుల పాలైన సర్పంచ్‌లు ఎంతో మంది ఉన్నారు. ఇప్పటికి బిల్లుల కోసం నిత్యం ఎదురు చూస్తూ సర్పంచ్‌లు కాలం వెళ్లదీస్తున్నారు. పదవి కోసం ఎన్నికల్లో గెలిచి ఓటేసిన గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథ కాలు అనుకున్న మేర జరగలేదని పలువురు సర్పంచ్‌లు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా మావాడు సర్పంచ్ అయితే ప్రభుత్వం నుండి వచ్చే పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, నిరుపే దలకు డబుల్ బెడ్‌రూంఇండ్లు, దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ వంటి ఇతర సంక్షేమ పథకాలు వస్తాయని కలలు కన్న ఓటర్లకు నిరాశ మిగిలింది. ప్రభుత్వంతీసుకున్న పలు విధానాలతో నాలుగే ళ్లుగా గెలిచిన సర్పంచ్‌లు, ప్రజలకు పై పథకాలు ఇప్పించలేని పరిస్థి తిలో నిరాశ నిస్పృహతో సర్పంచ్‌లు మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ఏడాదికి పాటు ప్రజలు నమ్ముకున్న ప్రజా ప్రతినిధిగానైనా ప్రజల నుండి విశ్వాసం పొందుతామా లేదా అన్న చర్చ ప్రతి సర్పంచ్‌ల మనసు నిండి వినిపిస్తుంది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్‌లుగా నాలుగేళ్లుగా ఏకగ్రీవంగా ఎన్ని కైన గ్రామాలకు ప్రభుత్వం ఇచ్చే నజరానా నిధులు నేటివరకు మంజూరు చేయలేదని త్వరగా మంజూరు చేస్తే చివరి సమయంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వీలు కలుగుతుందని ఏకగ్రీవ గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బీజేపీ నేతలు



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నూతన కలెక్టర్ జి రవిని మహబూబ్‌నగర్ బీజేపీ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాకుల రవి, అధికార ప్రతినిధి సురేందర్‌రెడ్డి, రమేశ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**కెటిదొడ్డి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలో గురువారం తెల్లవారుజామున పోలీస్ అధి కారులు చింతకుంట గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రెండు ట్రాక్టర్‌లు రాగా ఆపితనిఖీ చేశారు. ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేనందున పోలీస్ స్టేషన్‌కు ట్రాక్టర్లను తరలించారు. తరలించిన ట్రాక్టర్లలో కెఎ 36 టిసి 2653, కెఎ 36 టిఇ 2148, డ్రైవర్లు బోయ భీమన్న,కుర్వతాయన్నలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి. వెంకటేష్ తెలిపారు.

## వన దేవతల స్ఫూర్తితో జన సమస్యలపై సమరం

● ములుగు నుండి తొలిఅడుగు వేయనున్న రేవంత్‌రెడ్డి

● హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రీనివాస్ నాయక్ పిలుపు



**రాజాపూర్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు ముహూర్తం ఖరారయ్యిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డిగూడ ఎంపిటిసి సునిత భర్త విస్లావత్ శ్రీని వాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన వార్తతో మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి రేవంత్‌రెడ్డి పాదయాత్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన ములుగు సమ్మక్క, సారలమ్మ జాతర నుండి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు థాక్రేతో కలిసి రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. కాగా ఈ పాదయాత్ర ప్రారంభోత్సవానికి ఏఐసిసి అగ్రనేత ప్రియాంక గాంధిని రేవంత్‌రెడ్డి ఆహ్వానించారని పాదయాత్ర మొదట విడతలో భాగంగా 60 రోజుల్లో కనీసం 50 నియోజ కవర్గాలు కవరయ్యేలా తెలంగాణ కాంగ్రెస్ ప్లాన్ చేస్తోందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డికి మద్ద తుగా పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొ నాలని శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు.

## గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి

**అడ్డాకుల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో రూ.20లక్షల నిధులతో కూడిన నూతన భవన గ్రామపంచాయితీ, కాటారం గ్రామానికి రూ.20లక్షల నిధులతో నూతన భవన గ్రామపంచాయితీ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, ఎంపీడీఓ మంజుల, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు జయన్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు రంగన్నగౌడ్,వివిధ గ్రామాలఎంపీటీసీలు,సర్పంచులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందజేత



**అలంపూర్,ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** జోగులమ్మ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో జరగ బోయే శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వరస్వామి (జాతర) మహోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రా మిరెడ్డికి దేవస్థాన కమిటి సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. వారి వెంట మున్సిపాలిటీ గ్రామ పెద్దలు, శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**పెబ్బేరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక కేంద్ర పరిధిలోని జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పురపాలక కేంద్రం 3వ వార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జాన్‌కృపాకర్, వైస్ చర్మెన్ కర్రెస్వామి, యువ నాయకులు వేణుయాదవ్, మేకల ఎల్లయ్య,సాయినాథ్, మేనేజర్ గణేష్‌బాబు,ఏఈ రమేష్ నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమమహేశ్వర్ రెడ్డి తదిలరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



**వనపర్తి రూరల్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని అంజనగిరి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, ఉమ్మడి కాశీంనగర్ ఎంపీటీసీ నాగరాజు, అంజనగిరి సర్పంచ్‌నారాయణ,ఉపసర్పంచ్ ధర్మేంధర్, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొల్లంపల్లి కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే ఆల



**కొత్తకోట,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కొత్తకోట మండల పరిధిలోని అమడబాకుల గ్రామంలో జిల్లా గొర్రెల పెంపకందారుల అధ్యక్షుడు కొల్లంపల్లి తండ్రి మరణించడంతో అట్టి విషయాన్ని తెలుసు కున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి. అమడబాకుల గ్రామానికి చేరుకునే కొల్లంపల్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అలంపూర్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండెల్లి మండలం 12 లక్షల రూపాయలతో పునర్నిర్మాణం చేసిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహం ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం అన్నారు. ఉండవల్లి మండల కేంద్రంలో 12 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవన పునర్నిర్మాణం చేసిన నూతన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దేశానికి ఆదర్శవంతంగా సంక్షేమ పాలన సీఎం కెసిఆర్ అందిస్తున్నారని తెలిపారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, కెసిఆర్ కిట్, 24 గంటల ఉచిత విద్యుత్ అంది స్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ఎమ్మెల్యే తెలిపారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ నూతన జిల్లాల ను మండల రెవెన్యూ డివిజన్లను గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారని తెలిపారు. జాతిపిత గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యా న్ని కెసిఆర్ సర్కార్ సాకారం చేస్తున్నదని అన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి సరిపడా నిధులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు వీలుగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను మంజూరు చేయడంతో పాటు డంపింగ్ యార్డులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి బీసమ్మ, వైస్ ఎంపిపి దేవన్న, స్థానిక సర్పంచ్ రేఖ వెంకటేష్‌గౌడ్, ఎంపిటిసి సుంకన్న, రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి



మన ఊరు మనబడి పనులు పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

**లింగాల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మన ఊరు మనబడి కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి ప్రారంభానికి సిద్ధం చేయాలని డీఈఓ గోవింద రాజులు అన్నారు. లింగాల మండలంలోని దత్తారం ప్రాథమిక పాఠశాల రూ. 3 లక్షలతో చేపట్టిన విద్యుద్ధీకరణ, మరుగుదొడ్లు, కంపౌండ్‌వాల్ సౌకర్యం,తాగునీటి ఏర్పాటు, భవనాలకు కలరింగ్, వంట గదుల నిర్మాణ పనులను గురువారం సాయంత్రం డీఈఓ పరిశీలించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టులుగా ఎంపికైన పాఠశాల ల్లో అన్ని రకాల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు మన ఊరు మనబడి , మనబస్తీ మనబడి కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు తెలిపారు.పనుల్లో వేగం పెంచాలని అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు.ఈ మాసంలోనే పాఠశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్ని వసతులతో ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలు మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.రాష్ట్రప్రభుత్వం అన్నివస్తువులు కల్పిస్తుందని ఉపా ధ్యాయులు అంది పుచ్చుకుని విద్యార్థులను భవిష్యత్తులో తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సెక్టోరల్ అధికారిబరపటి వెంకటయ్య,బల్మూర్ మండల విద్యాధికా రిరామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నస్రీన్‌బేగం ఉన్నారు.

## బీజేపీ కంటే సీపీఐకే బలం..

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** 7,8 నియెజకవర్గాల్లో తప్ప తక్కిన చోట్ల బీజేపీ కంటే కమ్యూనిస్టులకే అధిక బలం ఉందని సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వనపర్తి లోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్ లో కామ్రేడ్ డి.చంద్రయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ డి.చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో వీరంతా ఏ పార్టీలో ఉన్నవారని ప్రశ్నించారు. విలువల్లో కమ్యూనిస్టుల గోటికి సరిపోరని అన్నారు. నోరులేని వారి పక్షాన ప్రశ్నించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజలకు ప్రశ్నించడం కమ్యూనిస్టు నేర్పుతోందని అన్నారు. ప్రజల చైతన్యం చేయడంతోనే పార్టీ బలపడుతుందని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇంటికి రూ.5లక్షల సహాయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతోందన్నారు. తమపై 123(బి) కఠిన సెక్షన్‌లతో కేసులు చేశారని,అయినా రాజీలేదని వారికి సీపీఐ అనుకూలమైతే కేసులు ఎందుకు పెడతారన్నారు.మతోన్మాద బీజేపీ అడ్డుకోవడమేధ్యేమ న్నారు. భరోసా కోసం రాజకీయ త్యాగం చేయమన్నారు. ఇళ్ల స్థలాలు రూ.5లక్షల సహాయంపై ముఖ్యమంత్రి సానుకూలం గా స్పందించాలన్నారు. పోడు భూముల పట్టాల కోసం పని చేస్తున్నామన్నారు.ఈ సభకు సీపీఐ కార్యదర్శి కె.విజయ రాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యదర్శి అరుణ్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు, డా.మురళీధర, సీపీఐ గద్వాల జిల్లా సెక్రటరీ ఆంజనేయులు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిబాలకిషన్,నారాయణపేట జిల్లా కార్యదర్శి డి.చంద్రయ్య సతీమణి బాలమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన సెగలు



లక్ష్మీ నరసింహ కాలనీ లో నిరసన తెలుపుతున్న ఐద్వా సంఘం సభ్యులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** అచలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ కాలనీలో నిరసనలో భాగంగా బడ్జెట్ ప్రతులను తగల పెట్టడం జరి గింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి కేంద్రబడ్జెట్ రూ.45,03,097 కోట్లతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. భారతదేశంలో దరిద్రం లేకుండా చేస్తామని, పేదలు లేని భారతాన్ని ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఘనంగా ప్రకటించి దరిద్ర నిర్మూలనకు ఉపయో గపడే పథకాలతో పాటు ఉత్పత్తి రంగానికి దోహదపడకేటాయింపులు చేయాలని ఐద్వా వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఆమె అన్నారు. ఉపాధిహామీ పథకానికి 2022-23 లో రూ.89.400కోట్లు కేటాయించి 2023-24 సంవత్సరానికి రూ.60వేల కోట్లు పరిమితం చేశారు. ఆహార సబ్సిడీ సంవత్సరానికి 50% తగ్గించారు. పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా లేదు 85% ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని బడ్జెట్ కార్పోరేట్లకు సంపన్నులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉందని బడ్జెట్ లో మహిళల గురించి ఊసే లేనటువంటి బడ్జెట్ రివైజ్ చేయాలని ఐద్వాగా డిమాండ్ చేయడం జరిగిందని పట్టణ కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు రేణుక, శోభ, రంజని, పార్వతి, శేషమ్మ, సుశీలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది



త్రిచక్ర వాహనాన్ని వికలాంగులకు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కటుటబడి పని చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగు లకు దివ్యాంగుల సంక్షేమశాఖ నుండి మంజూరైన త్రిచక్ర వాహనా లను లబ్దిదారులకు రామకృష్ణ జల్లాఘణపురం,నాగరాజు అల్వాల, వడ్ల శేఖరాచారి పెబ్బేరు, నాగరాజు చిట్యాల లకు వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసానికి ఆస్కారమే లేదు..

● మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అన్నట్లు పనికి రాని వేదిక ఏర్పరుచుకోని సొంత లబ్ది కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష నాయకుడికి కాలం ఖచ్చితంగా సమాధానం చెప్తుందని మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుండి వస్తున్న వనపర్తి మున్సిపాలిటీ అవిశ్వాసంపై వస్తున్న వార్తలు అవాస్త వమని ఆయన తెలిపారు. వాస్తవికంగా పట్టణ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం పట్టణం యొక్క అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోని స్థలం ఎంపిక చేయడం జరిగింది దీనిని కొందరు కౌన్సిలర్లు వ్యతిరేకించిన మాట వాస్తవం దీనిపై వనపర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసుకున్న సమావేశాన్ని కొందరు పట్టణ ప్రతిపక్ష నాయకులు వక్రబుద్ధితో చిత్రీకరించి మున్సిపాలిటీలో ఏదో జరుగుతున్నట్లుగా పాత్రికేయులకు తప్పుడు సమాచారం అందించారని అన్నారు. పాత్రికే యులు దీనిపై పూర్తి విచారణ జరపకుండా ప్రజల దృష్టికి తీసుకెళ్లడం ఎంత వరకు సమన్యాయం అనేది వారి దృష్టికి వదిలేద్దమని అన్నారు. సమస్య ఏదైనా ఉంటే మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటాం అని ఆయన తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

● రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి



సర్పంచ్ బచ్చిరెడ్డి

**రాజాపూర్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల మార్కెట్ యార్డులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయ డం జరుగుతుందని నేడు ఉదయం 8.30 గం.లకు కేక్ కట్ చేయడంతో పాటు అనం తరం నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమం విజయవంతానికి జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి, అత్యధికంగా 20 మంది రక్తదానం చేయడానికి లక్ష్మారెడ్డి అభిమానులు పెద్ద మొత్తంలో రక్తం ఇచ్చే విధంగా ముందుకు రావాలని రాజాపూర్ మండల సర్పం చ్‌ల సంఘం అధ్యక్షుడు కప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## బిసి కులగణన చేయాల్సిందే : బీఎస్పీ

**ఇటిక్యాల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులగణన చేయాల్సిందేనని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు జి. మణికుమార్, రాంబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. గురువారం మండల పరిధిలోని కారపాకుల, గార్లపాడు గ్రామా లలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కోటిసంతకాల సేకరణ మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి పై గ్రామాలలో పర్య టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు బిసిల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని బిసిల కులగణన చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రులు చేయమని చెప్పడం దుర్మార్గమైన చర్య అని అన్నా రు. సంవత్సరాలు గడుస్తున్నా కులగణన ఎందుకు చేయడం లేదని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులగణన చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆయన వెంట మండల అధ్యక్షులు తిరుపాల్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రాంబాబు, రాముడు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

